క్లుప్తంగా

గ్రామస్తుల చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంకు చెందిన బానోత్ బాలాజీ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్స పొందుతుండగా గ్రామస్తులు సేకరించిన విరాళాన్ని బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఇటీవల కూసుమంచి వద్ద జరిగిన ప్రమాదంలో కుమారుడు బానోత్ మణిచంద్ర మృతిచెందగా బాలాజీకి గాయాలయ్యాయి. ఈ మేరకు గ్రామస్తులు వసూలు చేసిన రూ.48,500 నగదును అతనికి అందించారు. కేఎల్ఆర్ ఫౌండేషన్ బాధ్యులు బానోతు కీమా, తేజావత్ రామోజీ, బానోతు కృష్ణ, సురేష్, సందీప్, గుగులోతు రాజశేఖర్ ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్



బ్యాగ్ అప్పగిస్తున్న డ్రైవర్, నాయకులు

ఖమ్మం అర్బన్: ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగ్‌ను అప్పగించిన ఆటోడ్రైవర్ తన నిజాయితీ చాటుకున్నాడు. ఖమ్మం రోటరీనగర్‌కు చెందిన ఇప్పగుంట తేజస్విని ఇటీవల హైదరాబాద్ ఎస్సార్‌నగర్ వద్ద ఆటోలో ప్రయాణించారు. ఆ సమయాన ఆమె నగదు, పాస్‌పోర్ట్, వీసా సహా కీలకమైన డాక్యుమెంట్లు కలిగిన బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన ఆటోడ్రైవర్ ఆర్.సికిందర్ అదేరోజు జూబ్లీహిల్స్‌లోని సీపీఎం కార్యాలయంలో అప్పగించగా, అక్కడి నాయకులు బ్యాగ్‌లోని వివరాల ఆధారంగా ఖమ్మం నాయకులు కల్యాణం వెంకటేశ్వరరావు, దొంగల తిరుపతిరావుకు సమాచారం ఇచ్చారు. దీంతో తేజస్వినిని వారు విషయాన్ని వివరించడంతో ఆమె హైదరాబాద్ వెళ్లగా బ్యాగ్‌ను అప్పగించడంతో ఆటోడ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపి నగదు బహుమానం ఇచ్చారు.

పోట్లకు సన్మానం

రఘునాథపాలెం: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి పీసీసీ ఇన్‌చార్జిగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావును ఆయన స్వగృహంలో సోమవారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. రావూరి నాగేశ్వరరావు, గుర్రం రవీంద్రరావు, కోటేరు నర్సిరెడ్డి, మందపాటి అప్పారావు, భూక్యా రాంబాబు, యువజన నాయకులు రెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

నేడు రైతునేస్తం కార్యక్రమం

రఘునాథపాలెం: రైతులకు శాస్త్రీయంగా సాగు సూచనలు అందించేందుకు 'రైతునేస్తం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు మండలంలోని రఘునాథపాలెం, రాంక్యాతండా, వీవీ పాలెం రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు యాజమాన్య పద్ధతులపై సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సమీపంలోని రైతువేదికల్లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏఈఈ జి.వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో కొత్త బస్‌స్టేషన్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

కూసుమంచి: ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కూసుమంచిలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూలై 9న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, గంగాధర్, గురుమూర్తి, గన్యానా యక్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, వెంకన్న, రాధాకృష్ణ, శ్రీను, శేషయ్య, ఉపేందర్ ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మా (హిందీ)
వినోద	ఎఫ్ 1
సాయిరాం	మార్గన్
ఆదిత్య	కన్నప్ప
శ్రీనివాస	కుబేర

- ఖమ్మం గాంధీచౌక్

సమయానికే మూలనపడ్డాయి!

పనిచేయని ఫాగింగ్ మిషన్లు

- దోమల కాలం వస్తున్నా మరమ్మతులు చేయని వైనం
- వర్షాలు కురుస్తుండడంతో వ్యాధుల దోమల భయం



మరమ్మతులకు గురైన ఫాగింగ్ మిషన్లు

ఖమ్మంమయూరిసెంటర్: వర్షాకాలం ప్రారంభమైంది. ఈ సమయంలో పలు రకాల అంటువ్యాధులు, ముఖ్యంగా దోమలతో సంక్రమించే వైరల్ జ్వరాల వ్యాప్తి చెందుతాయి. కానీ ఖమ్మంలో వ్యాధుల నియంత్రణకు నగరపాలక సంస్థ నిర్లక్ష్యం వహిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దోమల బెడదను నివారించడంలో కీలక పాత్ర పోషించే ఫాగింగ్ మిషన్ల నిర్వహణ లోపంపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేఎంసీలో వినియోగించాల్సిన ఫాగింగ్ మిషన్లపై పర్యవేక్షణ కొరవడిందని, మిషన్లు మూలన పడి నాలుగైదు నెలలు దాటినా మరమ్మతులు చేయించడంలో అధికారులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజారోగ్యానికి ముప్పు..

నగరంలో పారిశుద్ధ్య లోపం, నిల్వనీరు వంటి సమస్యలు ఒకవైపు ఉండగా.. మరోవైపు ఫాగింగ్ మిషన్ల నిరుపయోగం ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా పరిణమిస్తోంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో నగరంలో అంటువ్యాధులు మరింత విజృంభించే అవకాశం ఉంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందుగానే అప్రమత్తమై తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా, వారి నిర్లక్ష్యం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికైనా ఫాగింగ్ మిషన్లను వెంటనే మరమ్మతులు చేయించి, పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు, కార్పొరేటర్లు కోరుతున్నారు. అంతేకాకుండా దోమల నియంత్రణకు విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో నగరంలో అంటువ్యాధులు ప్రబలి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

దీనిపై కేఎంసీ శానిటేషన్ అధికారులను వివరణ కోరగా.. 25 ఫాగింగ్ మిషన్లు పని చేయడం లేదని గుర్తించామని, మరోసారి అన్ని మిషన్లను పరిశీలించి, త్వరలోనే వాటికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

నాలుగైదు నెలలుగా మూలనపడి..

నాలుగైదు నెలలుగా కేఎంసీ పరిధిలోని ఫాగింగ్ మిషన్లను మూలనపెట్టారు. మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. మిషన్లకు మరమ్మతులు చేయించడంపై అధికారులు పట్టింపు చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నగరంలోని ప్రతి డివిజన్‌కు ఒక ఫాగింగ్ మిషన్ చొప్పున మొత్తం 60 మిషన్లను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచారు. అయితే వీటిలో సగానికి పైగా మిషన్లు పనిచేయడం లేదని సమాచారం

ఉపాధ్యాయులకు వైవీ ఆదర్శం..



మాట్లాడుతున్న పాఠశాల విద్య ఏడీ లింగయ్య

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయ వృత్తిలో యలమద్ది వెంకటేశ్వర్లు(వైవీ) ఆదర్శంగా నిలుస్తారని పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య తెలిపారు. ఖమ్మం ఎన్నెస్పీ కాలనీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడమే కాక కరోనా సమయాన బాధితులకు అండగా నిలిచారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడగా డీఈఓ సామినేని సత్యనారాయణ, హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, కార్పొరేటర్ పైడిపల్లి సత్యనారాయణతో పాటు పూనాటి వెంకటేశ్వర్లు, రాము, రామారావు, నారాయణరావు, పారుపల్లి నాగేశ్వరరావు, వీరస్వామి, ఎం.మధు, కేవీఎస్.చలపతిరావు, వేగినాటి లక్ష్మయ్య, సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏసీ సమావేశ మందిరాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్‌రెడ్డి ప్రారంభించడంతో పాటు యలమద్ది వెంకటేశ్వరును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, నరసయ్య, ప్రభాకర్‌రావు, చలపతిరావు, మధు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌కు..

స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన రమణమూర్తిని సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్, సిబ్బంది జవ్వాది వేణుగోపాల్, గోపి, శ్యాంబాబు, కోటి, వీరాంజనేయులు, లక్ష్మీ హరిత, రమ, రవిబాబు, వెంకటనరసయ్య, అమర్‌నాథ్, వెంకట్, నరేష్, శ్రీనివాస్ ఉన్నారు.

పీఏసీఎస్ కార్యదర్శికి..

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం పీఏసీఎస్ కార్యదర్శిగా పనిచేసి సోమవారం పదవీ విరమణ పొందుతున్న ఏలూరి ఆనందరావును కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆత్మ కమిటీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ చావా శివరామకృష్ణ, సొసైటీ చైర్మన్ చావా వేణు, వైస్ చైర్మన్ చామకూరి రాజు, పూసులూరి పుల్లయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సిబ్బంది దాసయ్య, రమేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఉషా పోటీలకు ఎంపిక

ఖమ్మం స్పోర్ట్స్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 1 నుంచి 6 వరకు జరుగనున్న జాతీయ స్థాయి జూనియర్ బాలబాలికల ఉషా పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. పోటీల్లో తలపడే తెలంగాణ జట్టులో ప్రేమ్‌కుమార్, జి.సాత్విక్‌నాయుడుకు స్థానం దక్కింది. ఈ సందర్భంగా క్రీడాకారులను డీవైఎస్‌ఓ టి.సునీల్‌రెడ్డి, కోచ్ పి.పరిపూర్ణచారి అభినందించారు.

కేఎంసీ సమాచారం..

గ్యాంగ్‌వర్కర్లతో పారిశుద్ధ్య పనులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 7, 12, 39, 43 డివిజన్లలో గ్యాంగ్‌వర్కర్లతో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. డివిజన్‌కు 20 మంది వర్కర్లను ఏర్పాటు చేసి డ్రైయినేజీలు, రోడ్లు, ఖాళీ స్థలాలను శుభ్రం చేయించారు. పారిశుద్ధ్య పనులను అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.

వీధిదీపాలు ఏర్పాటు..

నగరంలోని 12, 15, 16, 51, 55 డివిజన్లలో పలు ప్రాంతాల్లో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేసి, వెలగని దీపాల చోటులో కొత్తవి అమర్చారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం..

కేఎంసీలో పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులను కేఎంసీ అధికారులు సన్మానించారు. అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానించారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి




వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని కేశ్వాపురం రైతుల ట్రాన్స్‌ఫార్మర్ లేక ఇబ్బందులు పడుతున్నారని సోమవారం గ్రీవెన్స్ జరుగుతున్న మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయూకేఎంఎస్ జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... సీతారామ ప్రాజెక్టు కాల్వ నిర్మాణానికి అడ్డుగా ఉందని అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి కొత్తది వేరే చోట ఏర్పాటు చేస్తామని ఇంతవరకు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ప్రజాపోరాటం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్‌లకు వినతిపత్రం అందజేశారు. హనుమంతరావు, కొత్తపల్లి వెంకట్ రెడ్డి, పేర్ల భిక్షం, వెంకటేశ్వర్లు, లింగయ్య, వెంకన్న, రమేష్, దొడ్డ వీరభద్రం, కోటయ్య, శివప్రసాద్, ఎస్‌కె.జమాయిల్, మల్లేష్ పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా తెలంగాణ..

- రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి



మాట్లాడుతున్న ఎంపీ రేణుకాచౌదరి

ఖమ్మంమయూరిసెంటర్: దేశం మొత్తానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తోందని, ఇక్కడ చేపట్టిన కులగణన దేశమంతా నిర్వహించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించడమే ఇందుకు నిదర్శనమని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తెలిపారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ తెలంగాణకు బీఆర్‌ఎస్, కేసీఆర్ కుటుంబం నష్టం చేయగా.. కేసీఆర్ కుటుంబం వేసిన అప్పుల భారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మోస్తున్నారని తెలిపారు. కాగా, అబద్ధాలు చెప్పడంలో బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలు ఒక్కటేనని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ కారణంగా రాష్ట్రానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ఆమె తెలిపారు. భద్రాద్రి జిల్లా మణుగూరు వద్ద వైఎస్సార్ కాలనీకి ఇప్పటికీ కరెంట్ లేకపోవడంతో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశామని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కార్పొరేటర్ రఫీద బేగం, నాయకులు మానుకొండ రాధాకిశోర్, వెంకటరత్నం, కట్ల రంగారావు, ఎండీ.ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, యడ్లపల్లి సంతోష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ పర్యటన



నివాళులర్పిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం ఖమ్మంలో పర్యటించారు. అనారోగ్యంతో మరణించిన పలువురి కుటుంబాలతో పాటు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. రఘునాథపాలెం మండలం సుబ్లీతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు భూక్యా చందు తల్లి అమ్మీ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని అజయ్‌కుమార్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నగర, మండల అధ్యక్షులు పగడాల నాగరాజు, అజ్మీరా వీరునాయక్‌తో పాటు గుత్తా రవి, మాధంశెట్టి హరిప్రసాద్, మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్, సూర్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు విస్తృతం

నేలకొండపల్లి: జిల్లాలో వాసవి క్లబ్ సేవలు విస్తృతం చేస్తున్నట్లు అంతర్జాతీయ అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో క్లబ్ క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఆరు నెలలో దాదాపు రూ.50 లక్షల సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ ఆఫీసర్ రేగూరి హనుమంతరావు, కొత్తా రమేష్, దోసపాటి ఉషారాణి, నాగలక్ష్మి, దోసపాటి చంద్రశేఖర్, వాసవి, షరాబు పవన్, కరుణ, జయశ్రీ, మాటూరి సుబ్రహ్మణ్యం, తెల్లాకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభం



గోపూజ నిర్వహిస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ హ్యాకాబావి రోడ్‌లో ఉన్న శ్రీ కృష్ణసాయి ఆశ్రమంలో, గాంధీచౌక్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభమయ్యాయి. జూలై 10 వరకు వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏకాదశ దీక్షలు చేపట్టి మాలధారణ, గోపూజలు, సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకాలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. గాంధీచౌక్ మందిరంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదరశ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, శ్రీ కృష్ణసాయి ఆశ్రమంలో చైర్మన్ లగడపాటి రామారావు, కార్యదర్శి సిద్దంశెట్టి నాగమణి, మధుసూదన్‌రావు, మోహన్‌రావు, రమేష్‌కుమార్, వెంకటరామారావు, సంజయ్, నర్సింహారావు, సుదర్శన్ గుప్తా, రమణ, సిద్దంశెట్టి శ్రీకాంత్, సరాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఖమ్మం అర్బన్: నగరంలోని కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ బాధ్యులు 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్లకోటి పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు



ప్లాంటేషన్ కార్యక్రమంలో అధికారులు

కూసుమంచి: రైతులు ఆయిల్‌పాం సాగును చేపట్టి అధిక లాభాలను పొందాలని కూసుమంచి ఏడీఏ సరిత, ఉద్యానశాఖ పాలేరు డివిజన్ అధికారి అపర్ణ కోరారు. సోమవారం మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన సుధీర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పాం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్‌పాం సాగును పెంచేందుకు రైతులు సహకరించాలన్నారు. ఈ సాగుతో అనేక లాభాలున్నాయని, నికర ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వాణి, ఏఈఓ సౌమ్య, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, రైతులు పాల్గొన్నారు.

వ్యర్థాలు కాల్వలో వేస్తే జరిమానా



మురుగు నీటిని తొలగిస్తున్న దృశ్యం

ఖమ్మంరూరల్: దుకాణదారులు వ్యర్థాలను కాల్వలో వేయొద్దని, అలా వేస్తే జరిమానాతో పాటు చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని మురుగునీటి కాల్వలో పేరుకుపోయిన నీటిని సోమవారం జేసీబీతో తొలగింపజేశారు. కాల్వలో కొంతకాలంగా చికెన్, మటన్ దుకాణాదారులు వ్యర్థాను వేస్తుండటంతో నీరు మొత్తం కలుషితమై దుర్గంధం వెదజల్లుతున్న విషయాన్ని తెలుసుకున్న కమిషనర్ మురుగుని తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యానికి ఇబ్బంది లేకుండా నడుచుకోవాలని, చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయొద్దన్నారు.

మోదీతోనే సుపరిపాలన సాధ్యం



మొక్కలు నాటుతున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: సామాజిక న్యాయం మోదీతోనే సాధ్యమని, ప్రధానిగా మోదీ సుపరిపాలన అందిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెన్సార్ బోర్డు మెంబర్ సన్నే ఉదయ ప్రతాప్ అన్నారు. నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనకు గుర్తుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పార్టీ 2 టౌన్ ఆధ్వర్యంలో 51 డివిజన్‌లో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవి గౌడ్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నాగేందర్, సుధాకర్, మహేందర్ సింగ్, సుబ్బారావు, నరసింహారావు, నకిరికంటి వీరభద్రం, లక్ష్మీనారాయణ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, టూ టౌన్ అధ్యక్షుడు ధనియాకుల వెంకట నారాయణయాదవ్, కృష్ణచారి, ఈశ్వర ప్రగడ లలిత, సురేష్ గౌడ్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ



ఇళ్ల మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

రఘునాథపాలెం: మండలంలోని బద్యాతండాలో 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సోమవారం పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాములు, పంచాయతీ కార్యదర్శి సునీత, యువ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోటేష్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్యా దేవి, బానోత్ లాల్ సింగ్, షేక్ చాందేమియా, సునావత్ అచ్చమ్మ పాల్గొన్నారు.

ఇళ్లకు శంకుస్థాపన

కామేపల్లి: ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలంగాణ వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నెమలిపురిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, విజయ, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న గోపాల్‌రెడ్డి

సంక్షిప్తంగా..

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి



మాట్లాడుతున్న అంజిని

నేలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం చేసేందుకు వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కమిటీ ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, చిదుముల జాన్‌రెడ్డి, వాకా శ్రీనాథ్, రాంబాబు, సత్యనారాయణ, కడియాల నరేష్, రంగయ్య, శ్రీనివాసరావు, మల్లయ్య, వెంకటేశ్వర్లు, సుభాన్ ఉన్నారు.

పాలకులు ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలి

ఖమ్మంరూరల్: ఎన్నికల సమయంలో ప్రజలకు పాలకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండలంలోని పడమటితండాలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ... అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. దేశ సంపదను కొందరి కార్పొరేట్‌ల చేతుల్లో పెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల బాధలను పట్టించుకోవడంలేదన్నారు. నాయకులు మిడకంటి చిన వెంకటరెడ్డి, వెన్నం ఆరెంపుల సైదులు, భాస్కర్, వీరభద్రం, సుధాకర్, శంకర్, శేషగిరి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 3, 4 తేదీల్లో నిర్వహించే 48 గంటల విద్యాసంస్థల బంద్ జయప్రదం కోరుతూ సోమవారం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ఆవరణలో బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, బొడ్డు రాము, జంపన్న, వీరబాబు, చరణ్, నదీని, స్వప్న, కిరణ్మయి, భరత్, బైరేష్, రంజిత్, గౌరీ ఉన్నారు.


ట్యాబ్‌ల పంపిణీ

నేలకొండపల్లి: పీయంఆర్ ట్రస్టు నుంచి మండల విద్యావనరుల కేంద్రంలో పని చేస్తున్న సీఆర్‌పీ, సిబ్బందికి సోమవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య ఏడుగురికి ట్యాబ్‌లు అందించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ఎంఈఓ బీ.చలపతిరావు, సీఆర్‌పీలు, సిబ్బంది, ట్రస్ట్ నిర్వాహకులు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగులు..

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో యరగడ్ల బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగరాజు, కుమార్తె సత్యవతి సోమవారం విద్యార్థులకు ఎంఈఓ వెంకట్ చేతులమీదుగా పుస్తకాలు, బ్యాగులు, సామగ్రిని అందజేశారు. కామేపల్లి హైస్కూల్‌లో పదో తరగతి వార్షిక ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.16 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. హెచ్‌ఎం నరసింహారావు, శైలా, ఉపాధ్యాయులు విజయ, పుష్ప, కిషన్ నాయక్, కోటయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, నాగేశ్వరరావు, రమేష్, కృష్ణ విద్యార్థులు ఉన్నారు.

అలరించిన శకుని 2.0 నాటిక



నాటికలోని ఓ సన్నివేశం

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ యునిక్వీ సంస్థ సంయుక్త ఆధ్వర్యాన సోమవారం రాత్రి ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రదర్శించిన 'శకుని 2.0' నాటిక ప్రేక్షకులను అలరించింది. చిన్న గంతోటి రచన, దర్శకత్వంలో ఈ నాటికను ఖమ్మం జిల్లా కళాకారులు సమాజ అసమానతలు, సామాజిక రుగ్మతలు తదితర అంశాలను ప్రతిబింబించే విధంగా నాటికను ప్రదర్శించారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, యునిక్వీ సంస్థ కళాకారులకు 45 రోజుల పాటు నాటక ప్రదర్శనలపై శిక్షణలనిచ్చి చివరిగా ఖమ్మంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా కూరాకుల వలరాజు, కాంతేశ్వరరావు, శ్రీధర్, సుబ్బరాజు, కమేడియన్ మొగిలి గుణకర్ ఉన్నారు.